# Eenadu

## భూగర్భ జలవనరులశాఖలో ఉద్యోగాల ఫలితాలు వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ భూగర్భ జలవనరుల శాఖలో వివిధ పోస్టులకు నిర్వహించిన పరీక్ష ఫలితాలను టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. అసిస్టెంట్ కెమిస్ట్(1), అసిస్టెంట్ జియోఫిజిస్ట్ (02), అసిస్టెంట్ హైడ్రోజియోలాజిస్ట్(27-ఒకటి వైద్య నివేదికల కోసం ఆపారు) అసిస్టెంట్ హైడ్రోలజిస్ట్(9) పోస్టులకు ఎంపికైన మొత్తం 39 మంది జాబితాను కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచారు.